# 6.ఎ అధ్యాయం

### 6.ఎ. ప్రాజెక్టుల యొక్క సాంఘిక ప్రభావ మదింపు (ఎస్.ఐ.ఎ)

6.ఎ1. ఎప్పుడైనా క్రొత్త ప్రాజెక్టులు లేక ఉన్న ప్రాజెక్టుల పరిమితిని పెంచడాన్ని చేపట్టడంవలన, మైదాన ప్రాంతాల్లో 400 లేక ఎక్కువ కుటుంబాలు, గిరిజన ప్రాంతాలు లేక పర్వత ప్రాంతాలు లేక రాజ్యాంగంలోని 5వ షెడ్యూలులో తెలిపిన ప్రాంతాలలో 200 లేక అంతకుమించి కుటుంబాలు తప్పనిసరిగా నిర్వాసితులవుతున్నట్లయితే, నిర్ణయించిన పద్ధతి ప్రకారం, అట్టి ప్రాంతాల్లో సంబంధిత ప్రభుత్వం, ఒక సాంఘిక ప్రభావ మదింపు అధ్యయనాన్ని, విధిగా చేపట్టాలి.

6.ఎ(2.1) పైన తెలిపిన సాంఘిక ప్రభావ మదింపు (ఎస్.ఐ.ఎ) నివేదిక, నిర్ణయించిన నమూనాలో, వివిధ ప్రత్యామ్నాయాలను దృష్టిలో ఉంచుకొని, పేరుపొందిన ఏజెన్సీలను ఉపయోగించుకొని, తయారుచేయాలి.

6.ఎ(2.2) సాంఘిక ప్రభావ మదింపు అధ్యయనం చేసేటప్పుడు, ప్రభుత్వ మరియు ప్రజల ఆస్తులు, మౌలిక సదుపాయాలు ముఖ్యంగా రోడ్లు, ప్రజారవాణా, మురుగు నీటి పారుదల, పారిశుధ్యం, రక్షిత త్రాగునీటి వనరులు, పశువుల త్రాగునీటివనరులు, సరస్సులు, పచ్చిక మైదానాలు, తోపులు, పోస్టాఫీసులు, చౌకధరల దుకాణాలు మొదలగు ప్రజాసౌకర్యాలు; ఆహారధాన్య గిడ్డంగులు, విద్యుత్ సరఫరా, ఆరోగ్య సదుపాయాలు, పాఠశాలలు మరియు విద్య/శిక్షణ సదుపాయాలు, ప్రార్థనా స్థలాలు, గిరిజన సాంప్రదాయ సంస్థల స్థలాలు, స్మశాన వాటికలు మొదలగు వాటిపై కూడా ప్రాజెక్టు వల్ల కలిగే ప్రభావాన్ని సంబంధిత ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలి.

6.ఎ(2.3) ప్రాజెక్టువలన నష్టం కలిగే ఏ అంశాన్నైనా పూరించుటకు చేపట్టే చర్యలు, అట్టి ప్రాంతాల్లో అమలులోవున్న కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వ పథకం లేక కార్యక్రమాలకు తక్కువగాకుండా ఉండునట్లు సంబంధిత ప్రభుత్వం నిర్దేశించవచ్చును.

6.ఎ(3.1) ఏదేని చట్టము, నియమాలు, నిబంధనలు సూచనల ప్రకారము పర్యావరణ ప్రభావ మదింపు అధ్యయనము (ఇ.ఐ.ఏ) కూడా అవసరమయితే, సాంఘిక ప్రభావ మదింపు అధ్యయనము, పర్యావరణ ప్రభావ మదింపు అధ్యయనంతోపాటు చేయాలి.

6.ఎ(3.2) ఇ.ఐ.ఏ మరియు ఎస్.ఐ.ఏ. రెండూ అవసరమైనప్పుడు, ఇ.ఐ.ఏ. కోసం ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో జరిపే బహిరంగ చర్చల్లో ఎస్.ఐ.ఏకి సంబంధించిన అంశాలను కూడా చర్చించాలి. సంబంధిత ప్రభుత్వం అట్టి బహిరంగ చర్చలను ఏర్పాటుచేయాలి.

6.ఎ(3.3) ఇ.ఐ.ఏ. అవసరం కానప్పుడు ఎస్.ఐ.ఏ. నివేదికను, సంబంధిత ప్రభుత్వం ప్రభావిత ప్రాంతంలో ఏర్పాటుచేసే బహిరంగ చర్చల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

6.ఎ(4.1) ఎస్.ఐ.ఏ. నివేదికను, సంబంధిత ప్రభుత్వం ఏర్పాటుచేసిన, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన, వివిధ అంశాల నిపుణులతో కూడిన బృందంచే పరీక్షించబడవలెను. ఇద్దరు, అనధికార సాంఘిక శాస్త్రవేత్త మరియు పునరావాస నిపుణుడు, షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు జాతుల సంక్షేమ శాఖల కార్యదర్శి/ కార్యదర్శులు లేక వారి ప్రతినిధులు మరియు అవసరమైన సంస్థల యొక్క ప్రతినిధులను ఈ బృందంలో పనిచేయుటకు సంబంధిత ప్రభుత్వం నామినేట్ చేయాలి.

---

జి.ఓ.ఎమ్.ఎస్. నెం.134, నీటిపారుదల ఆయకట్టు ప్రాంత అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం, ఎల్.ఎ. IV ఆర్ అండ్ ఆర్) శాఖ, తేది.13-11-2009 ద్వారా 6ఎ అధ్యాయం చేర్చబడినది.

6.ఎ(4.2) ఇ.ఐ.ఏ. మరియు ఎస్.ఐ.ఏ. రెండూ అవసరమైనప్పుడు, ఎస్.ఐ.ఏ. నివేదిక కాపీని, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖచే ఇ.ఐ.ఏ. కోసం నియమించబడ్డ ఏజన్సీకి అందుబాటులో ఉంచాలి. అంతేగాక, ఇ.ఐ.ఏ. నివేదిక కాపీని పై పేరాలో తెలిపిన నిపుణుల బృందంతో చర్చించాలి.

6.ఎ(5) ఇ.ఐ.ఏ. అనుమతి, నిర్ధారించిన పద్ధతి మరియు కాలపరిమితికి లోబడి ఇవ్వాలి.

6.ఎ(6) మైదాన ప్రాంతాల్లో 400 అంతకుమించి మరియు గిరిజన లేక పర్వత ప్రాంతాలు, లేక రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్లో పేర్కొన్న ప్రాంతాల్లో 200 అంతకుమించి కుటుంబాలు ఏకమొత్తంగా నిర్వాసితులవుతున్న ప్రాజెక్టులకు ఎస్.ఐ.ఏ. అనుమతి తప్పనిసరి మరియు ఎస్.ఐ.ఏ. అనుమతిలో పొందుపరచిన షరతులను సంబంధితులందరు పాటించాలి.

6.ఎ(7) జాతీయ భద్రతకు సంబంధించిన అత్యవసరంగా కనీస భూసేకరణ అవసరమయ్యే ప్రాజెక్టులకోసం రక్షణమంత్రిత్వ శాఖ ఈ అధ్యాయంలోని అంశాల పరిధినుండి మినహాయించ బడినది. అయితే ప్రభావిత కుటుంబాల అవసరాల పరిరక్షణకు నిర్దేశించిన విధంగా సంస్థాగత రక్షణలు కల్పిస్తూ ఈ విధానం యొక్క ఉద్దేశాలను సాధించ వలసివుంటుంది.